197) మాళవిగౌళ/ ఖరహరప్రియ

ప॥ నేరగల దొక్కటె నిశ్చలబ్రహ్మవిద్య । వారివారియంతర్యామే వచ్చి పెరరేచీని ॥

చ॥ వొక్కరు నేర్పగవద్దు వొగి సంసారధర్మము । దిక్కై పుట్టించినప్రకృతియు నేర్పీని ।
గుక్కడ జంతులు చన్నుగుడుప నేరుపవద్దు । చక్కగా ననాదివాసనలే నేర్పీని ॥

చ॥ అంచ నెవ్వరు నిద్రవొమ్మని బుద్ధిచెప్పవద్దు । మించి వారితమోగుణమే కప్పీని ।
కొంచక భుజియించుమని కోరి యచ్చరించవద్దు । పెంచినతనయాకలే పిలిచి తెచ్చీని ॥

చ॥ అట్టె పనివాటల అలవాటు చూపవద్దు । యెట్టైనా తనజాతే సేయిపించీని ।
వొట్టుక శ్రీవేంకటేశు డున్నాడు కోనేటిదండ । పట్టికొలిచినవారే భాగ్యవంతు లిలను ॥